


# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్

గురువారం 15-1-2026 పేజీలు : 8


ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో

## పాల్గొన్న మంత్రి సురేఖ ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట/ఐనవోలు జనవరి 14, ప్రజా జ్యోతి

భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఐనవోలు మండల కేంద్రంలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీమతి కొండ సురేఖతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేకెఆర్ నాగరాజు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.తొలుత బ్రహ్మోత్సవాల వేదికకు విచ్చేసిన మంత్రి సురేఖకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఇద్దరినీ పూర్ణకుంభంతో ఆహ్వానించి వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి తీర్థ-ప్రసాదాలను అందజేశారు.తదనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న విషయం మీద భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సమన్వయంతో పనిచేసి ...

మిగతా 5లో...





# ఈనెల 18న మేడారానికి ముఖ్యమంత్రి,మంత్రుల రాక

- భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- 19న మేడారం గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రి రాకకోసం సన్నాహాల్లో జిల్లా యంత్రాంగం
- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

2 లో..

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)

ఈనెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు మేడారానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం మేడారం హరిత హెూటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పిఓ చిత్రమిశ్రా,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ముఖ్యమంత్రి మేడారం చేరుకున్న అనంతరం అక్కడే బస చేయనున్నారని,19న శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.18న రాష్ట్ర స్థాయి యంత్రాంగం మొత్తం మేడారం లోనే ఉండనున్నందున,ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని అధికారులను కోరారు.18వ తేది ఆదివారం ...

## డిసిసిబి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**మేనేజర్ అజ్మీర జ్యోతిబసు , ఫీల్డ్ ఆఫీసర్ చిలివేరు రమేష్**

గణపురం ప్రజాజ్యోతి జనవరి 14

గణపురం మండల కేంద్రంలోని డిసిసిబి సేవలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ అజ్మీర జ్యోతిబసు ఫీల్డ్ ఆఫీసర్ చిలివేరు రమేష్ లు పేర్కొన్నారు బుదవారం వారు మండల కేంద్రంలో బ్యాంకు సేవలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 32 బ్రాంచ్ లలో 2500 కోట్ల టర్నోవర్ తో ప్రజలకు సేవలందించడం జరుగుతుందని వివరించారు. అత్యధిక వడ్డీ రేట్లతో డిపాజిట్ స్కీమ్స్ ,తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్ నూతన ఖాతాలు తదితర సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# ఈనెల 18న మేడారానికి ముఖ్య మంత్రి,మంత్రుల రాక

- భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- 19న మేడారం గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రి రాకకోసం సన్నాహాల్లో జిల్లా యంత్రాంగం
- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)**
ఈనెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు మేడారానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం మేడారం హరిత హొటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పిఒ చిత్రమిశ్రా,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ముఖ్యమంత్రి మేడారం చేరుకున్న అనంతరం అక్కడే బస చేయనున్నారని,19న శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.18న రాష్ట్ర స్థాయి యంత్రాంగం మొత్తం మేడారం లోనే ఉండనున్నందున,ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని అధికారులను కోరారు.18వ తేది ఆదివారం కావడం,పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని,ఆదృష్టితో ముఖ్య మంత్రి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో సహకరిస్తున్న జిల్లా అధికారులు,వారిబృందాలకు,జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి సీతక్క తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రోటోకాల్, బందోబస్త్,వసతిసాంస్కృతిక కార్యక్రమాలు,జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ నిర్వహణ పనులను ఆర్ అండ్ బీ శాఖకు అప్పగించారు. మేడారం జాతరతో పాటు గద్దెల ప్రాంగణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీఓను ఆదేశించారు. ముఖ్యమంత్రి,వీఐపీ ప్రోటో కాల్ బాధ్యతలను ఆర్డీఓ వెంకటేష్ కు అప్పగించారు. ముఖ్యమంత్రి నిర్వహించే బహిరంగ సభకు జిల్లాలో ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. అలాగే ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ధింసా, కోయ,గుస్సాడి,కొమ్ము కోయ తదితర సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి భద్రత,రూట్ మ్యాప్,పార్కింగ్,గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పర్యవేక్షించనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ప్రజాజ్యోతి' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్సంపేట, జనవరి 14(ప్రజాజ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో బుధవారం 'ప్రజాజ్యోతి' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ హితం కోరే విలువైన వార్తలతో పత్రికలు ప్రజలకు చేరువ కావాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రజాజ్యోతి విలేకరుల బృందం పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసింది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, ఏసీపీ రవీందర్‌రెడ్డిలు తమ కార్యాలయాల్లో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రజాజ్యోతి పత్రికా సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వృత్తిపరంగా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి నియోజకవర్గ విలేకర్ లు భరత్ కుమార్ యాదవ్ (నర్సంపేట), కొమ్మురాజు యాదవ్(నల్లబెల్లి), రంజిత్ యాదవ్ (నెక్కొండ), రజాకర్ యాదవ్ (చెన్నారావుపేట), ఫరీద్ పాషా (ఖానాపురం), మురళి (దుగ్గొండి)లతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## కన్నులపండువగా గోద రంగనాదుల కళ్యాణం

**కొడకండ్ల, జనవరి 14 (ప్రజాజ్యోతి) :**



కొడకండ్ల మండలంలోని ఏడునూతుల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలొ బుధవారం కన్నులపండువగా గోదరంగనాధుల కళ్యాణం వేద పండితులు శశంకాచార్యుల ఆధ్వర్యంలో జరిగింది, అలయ చైర్మెన్ నూతనగంటి రాంబాబు, గ్రామ సర్పంచ్ మురాశెట్టి ఉమ అంజయ్య, దాతలు నెల్లుట్ల సుధాకర్ రావు,నెల్లుట్ల గోపాలరావు అధ్వర్యంలో అధిక సంఖ్యలో గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాదుల కళ్యాణం


**ఏటూర్ నాగారం జనవరి 14 ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో భోగి పర్వదినాన పురస్కరించుకొని గోదాదేవి రంగనాదుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అర్చకులు ఎలా ప్రగడ నాగేశ్వరరావు శర్మ కళ్యాణం కత్రువును జరిపించారు. స్థానిక సర్పంచి కాకుల మరి శ్రీలత లక్ష్మీనరసింహరావు దంపతులు హాజరై కళ్యాణ మహొత్సవాన్ని నిర్వహించారు.ఆలయంలో కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అలవాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్. కోశాధికారి దీన బాంధవ స్వామి, బాల్య ప్రసాద్, పెండ్యాల సంతోష్, బాలాజీ బ్రహ్మానంద చారి, కాకుల మరి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణం

**వర్ధన్నపేట జనవరి 14 ప్రజా జ్యోతి**




వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో భోగి పండుగ సందర్భంగా గోదారంగనాయకుల స్వామివారి కళ్యాణ మహొత్సవాన్ని మంగళవారం భక్తి పరవశంతో ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు వెంకటరత్నమాచార్యులు, విక్రమాచార్యులు, నాగేంద్రాచార్యులు వేదమంత్రాల స్తోత్రాలతో స్వామివారి కళ్యాణ మహొత్సవాన్ని వైభవంగా జరిగేలా చేశారు. గ్రామంలో వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతున్న ఈ మహొత్సవంలో కర్నాల కుటుంబానికి చెందిన వారు గోదామాత దేవికి పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగించారు. తలంబ్రాల కొలువుతో కళ్యాణం విశేషంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ హాజరై స్వామివారి దివ్యాశీస్సులు పొందారు. గ్రామంలో తమ వంశపారంపర్యంగా నిర్వహిస్తున్న ఈ కళ్యాణ మహొత్సవం ప్రతి సంవత్సరం ఇదే విధంగా హర్షోల్లాసాలతో జరగాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సిరువోలు సత్యనారాయణరావు, కొండలరావు, శ్రీనాథరావు, బుచ్చిబాబు, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, పులసాని దేవేందర్రావు, ఆకారపు వెంకటేశ్వర్లు, తక్కలపల్లి శ్రీకాంత్ రావు, బొమ్మెర శ్రీనివాస్, చిట్టి మల్ల వెంకటేశ్వర్లు, దుగ్గాల రామారావు తో పాటు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ మహా జాతర కు భారీ ఏర్పాట్లు

**తుది దశకు చేరుకున్న ఏర్పాట్లు**

**క్షేత్ర స్థాయిలోనే ఉండి, ప్రతి విభాగం పనితీరును సమీక్షిస్తూ దిశానిర్దేశం చేస్తున్న మంత్రి సీతక్క**



**ఏటూర్ నాగారం జనవరి 14 ప్రజా జ్యోతి**

మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర--2026కు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లన్నిటిపై నిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడానికి మంత్రి సీతక్క మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యం, సుభిక్ష దర్శనం ఆమె ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా మంత్రి సీతక్క నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది మేడారం, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు. మొబైల్ నెట్ వర్క్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్ధతిలో 33 మొబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోస 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు.

285 బ్లాకుల్లో 57అబశ్రీశ్రీఅబశ్రీశ్రీ00 టాయిలెట్లను సిద్ధం చేశారు. వీటికి అధనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటులోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 దోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు. ఆలయాలు, ప్రధాన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో వేల సంఖ్యలో హై పవర్ లైట్లు వెలుగులు పంచుతుండగా, అత్యవసర పరిస్థితుల కోసం 28 డీజిల్ జనరేటర్లు బ్యాకప్ గా సిద్ధంగా ఉన్నాయి. భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4000 బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు.

జాతర సమయంలో ఆరోగ్య సేవల కోసం మొత్తం 5,192 మంది వైద్య సిబ్బందిని నియమించారు. భక్తులకు సేవలందించేందుకు 30 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు, 50 పడకల ప్రధాన ఆసుపత్రి, రోజుకు 30 మెడికల్ క్యాంపులు పనిచేస్తాయి. జంపన్నవాగులో ప్రమాదాలను నివారించేందుకు 210 మంది గజ ఈతగాళ్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది, 100 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు 15 ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 మంది ఫైర్ ఫైటర్లు సిద్ధంగా ఉన్నారు. అటవీ శాఖ ద్వారా పార్కింగ్, రోడ్లతో పాటు పర్యావరణ సంరక్షణ చేపడుతుండగా, ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనులకు కొబ్బరి కాయ, బెల్లం, ఇతర వ్యాపారాల కోసం లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. మొత్తంగా మేడారం మహాజాతర--2026ను ప్రపంచ స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం, సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది.



**మేడారం మహా జాతర కు భారీ ఏర్పాట్లు ఇలా.**

భక్తుల అంచనా: సుమారు 3 కోట్లు
విధుల్లో సిబ్బంది: 21 శాఖలు, 42,027 మంది
ఆదివాసీ వాలంటీర్లు: 2,000 మంది
పరిపాలనా విభజన: 8 జోన్లు, 42 సెక్టర్లు
కమ్యూనికేషన్ -టెక్నాలజీ
శాశ్వత మొబైల్ టవర్లు: 27 తాత్కాలిక మొబైల్ టవర్లు: 33
వి హెచ్ ఎఫ్ సెట్లు: 450
రవాణా - పార్కింగ్
పార్కింగ్ స్థలాలు: 42
మొత్తం విస్తీర్ణం: 1,418 ఎకరాలు
టీజీఎస్ఆర్టీసీ బస్సులు: 4,000
మొత్తం ట్రిప్పులు: 51,000
ఆర్టీసీ సిబ్బంది: 10,441
తాగునీరు డ్రెస్సింగ్ రూములు
తాగునీటి నల్లాలు: 5,482
జంపన్నవాగు వద్ద డ్రెస్సింగ్ రూములు: 119
పారిశుధ్యం
బ్లాకులు: 285
టాయిలెట్లు: 5,700
పారిశుధ్య సిబ్బంది: 5,000
ట్యాంకర్లు: 150
ట్రాక్టర్లు: 100
స్వీపింగ్ మెషిన్లు: 18
జెసిబిలు: 12
స్వచ్ఛ ఆటోలు: 40
దోజర్లు: 16
విద్యుత్ -- లైటింగ్
ట్రాన్స్ఫార్మర్లు: 196
విద్యుత్ స్తంభాలు: 911
విద్యుత్ లైన్లు: 65.75 కి.మీ
విద్యుత్ సిబ్బంది: 350
డీజిల్ జనరేటర్లు (బ్యాకప్): 28
వైద్యం
వైద్య సిబ్బంది: 5,192
అంబులెన్సులు: 30
బైక్ అంబులెన్సులు: 40
ప్రధాన ఆసుపత్రి: 50 పడకలు
రోజుకు మెడికల్ క్యాంపులు: 30
జంపన్నవాగు భద్రత
గజ ఈతగాళ్లు: 210
సింగరేణి రెస్క్యూ: 12
ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు: 100
అగ్నిమాపక సిబ్బంది
ఫైర్ బ్రిగేడ్ వాహనాలు: 15
ఫైర్ ఫైటర్లు: 268

## ముగ్గుల పోటీ విజేత లకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే జిఎస్సార్

**భూపాల్ పల్లి, టౌన్ ప్రజా జ్యోతి, జనవరి 14**



జయశంకర్ జిల్లా భూపాలపల్లి పుల్లూరిరామయ్య పల్లి 10వ వార్డు లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ప్రియతమా నాయకుడు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతి ప్రధాని చేశారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి బాంపల్లి సిద్దుజా, రెండొవ బహుమతి అవధూత లక్ష్మి ప్రసన్న, మోడవ బహుమతి మూడేత్తుల మమతా, మూడేత్తుల కోమల కు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు ఎమ్మెల్యే గారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు వంశీ,షోషల్ అర్బన్ షోషల్ మీడియా ఇంచార్జ్ మాటేటి రాజుకుమార్, మరియు కాంగ్రెస్ నాయకులు భైరవేణి రాజకుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు ఊరి ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండించిన ఐజేయూ ములుగు జిల్లా ఉప అధ్యక్షుడు గంపల శివకుమార్

**ఏటూర్ నాగారం జనవరి 14 ప్రజాజ్యోతి**



హైదరాబాద్ లో సీనియర్ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ములుగు జిల్లా ఉప అధ్యక్షుడు గంపల శివకుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులను నేరస్తులుగా చూడటం సరికాదని, వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఉద్దేశంతోనే క్రీడా పోటీలు

**రాయపర్తి జనవరి 14 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా నైపుణ్యాలను గుర్తించడానికి, క్రీడాకారులను ప్రోత్సహించాలని అనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతిలను ప్రదానం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి స్థానిక సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు చందు మల్లేష్ గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, మచ్చ శ్రవణ్ చిలువేరు సాయి గౌడ్, జీవన్, ఐత రవి ఉబ్బని మధు, ఐత జంపి, గారే నరేష్,గారే విష్ణు గుండె రాకేష్ గారే అఖిల్, ఐత వెంకటేష్,డెక్క రాహుల్ టోర్నమెంట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ వేడుకలు

## భోగి మంటలు రంగవల్లులతో ఘనంగా భోగి పండుగ

**కొడకండ్ల, జనవరి 14 ( ప్రజాజ్యోతి) :**
సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం భోగి పండుగ పురస్కరించుకొని మండలంలోని ప్రజలు ఉదయం భోగి మంటలు వేసుకొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందంగా గడిపారు. మహిళలు ఇంటి ముందు రంగు రంగుల.రంగవల్లతో ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు,నవధాన్యాలు, రేగు పండ్లు పెట్టి అలంకరించడంతో గ్రామా లలోని వీధులన్నీ, శోభాయమానంగా, చూడముచ్చటగా, కన్నుల పండుగగా తయారయ్యాయి. మండల కేంద్రంలో పగటి వేషగాల్ల వేషధారణ కళా ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. రైతులు పశువులను అలంకరించి గోమాతలకు




పూజలు నిర్వహించి భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## కెసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**నర్సంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**
నర్సంపేట జి.జి.ఆర్ పల్లి(గుర్రాల గండి రాజపల్లి) గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జి.జి.ఆర్ పల్లి నుండి గొబ్రియ తండ క్రాస్ వరకు బీటీ రోడ్డు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గార్ల సహకారంతో మంజూరు ఇప్పించి గతంలో శంకుస్థాపన చేశారు.అట్టి పనులు పూర్తి అయిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి గుర్రాలగండి రాజపల్లె గ్రామం నుండి గ్రామ పార్టీ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూత్తూరు కోమల – రమేష్,కత్తుల కుమారస్వామి,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పురాని రవీందర్,యూత్ అధ్యక్షులు బూస శ్రీశైలం,వార్డు సభ్యులు దగ్గుల లింగయ్య,కర్జల రామ,తూత్తూరు స్రవంతి,తూత్తూర్ రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ శీలం రవి,మాజీ వార్డ్ మేంబర్లు తూ నరసయ్య,తూత్తూరు పూలమ్మ,యాదవ సంఘం అధ్యక్షులు తూత్తూరు సాంబయ్య,సొసైటీ డైరెక్టర్ కత్తుల వెంకటేశ్వర్లు,తుత్తూరు కటయ్య,తూత్తూరు నరసయ్య,తుత్తురు రాములు,ఇంజపెల్లి సాంబయ్య,తుత్తూరు అనిల్,విగ్నేష్,కిరణ్,వినయ్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### ఎస్సై ముత్యం రాజేందర్

**రాయపర్తి జనవరి 14 ప్రజా జ్యోతి**
ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన నార్లాపురం జయమ్మ(40) తొర్రూర్ లోని ప్రైవేటు హాస్పిటల్లో బుధవారం చనిపోయింది. జయమ్మ కుమార్తె అయిన నార్లపురం శిరీష ఇటీవల ప్రేమ వివాహం చేసుకోవడంతో మనోవేదనకు



గురవుతున్న జయమ్మ ఈనెల 11వ తేదీన గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు తొర్రూర్ లోని ప్రైవేట్ హాస్పటల్లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించిన జయమ్మ బుధవారం చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. కాగా జయమ్మ కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. అని ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

## బ్యాండ్ కళాకారుల క్యాలెండర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది




**నర్సంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాండ్ కళాకారుల సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా క్యాలెండర్ తీస్తున్న సందర్భంగా బ్యాండ్ కళాకారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు సంఘంకు ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా. రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న. నర్సంపేట మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి. నర్సంపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్. మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్. బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేను ముద్దుల శ్రీధర్ రెడ్డి.బ్యాండ్ మండల అధ్యక్షులు కుక్కమూడి ఏసోబు.మాజీ అధ్యక్షులు మడిపెద్ది రాములు ఉపఅధ్యక్షులు ఎండి చిన్న రఫీ. కార్యదర్శికొయ్యల జహూర్. మిట్టగడుపుల చిన్న రవి. కొయ్యల కట్టయ్య. పాల్గొన్నారు

## ప్రజా జ్యోతి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి




**నర్సంపేట జనవరి 14 (ప్రజాజ్యోతి)**
నర్సంపేట నియోజకవర్గ ప్రజాజ్యోతి మండల, డివిజన్ రిపోర్టర్స్ యొక్క కోరిక మేరకు వారు నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాజ్యోతి పత్రిక రాజకీయాలు, ప్రస్తుత వార్తలు, వినోదం మరిన్ని అంశాలపై తాజా వార్తలు, బ్రేకింగ్ న్యూస్ లోతైన కవరేజ్‌తో ముందుకు పోవాలని అన్నారు. ప్రజా జ్యోతి పత్రిక ప్రజలకు అధికారులకు వారధిగా ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం వారియొక్క వార్తలతో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో, ప్రజా జ్యోతి డివిజన్ రిపోర్టర్ భరత్ కుమార్ యాదవ్, మండల రిపోర్టర్స్ రాజు యాదవ్, రంజిత్ యాదవ్, రజాకార్ యాదవ్, మురళి, ఫరీద్, బిజెపి మండల అధ్యక్షులు,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## వర్ధన్నపేటలో బూత్ నిర్మాణ్ అభియాన్ కార్యక్రమం




**వర్ధన్నపేట జనవరి 14, ప్రజాజ్యోతి**
వర్ధన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ల ఆధ్వర్యంలో బుధవారం 203 బూత్ 3వ వార్డు లో బూత్ నిర్మాణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులుగా వెలమకంటి గిరిప్రసాద్ ని, ప్రధాన కార్యదర్శిగా కొండేటి బాబు ని నియమిస్తూ కమిటీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండలం బూత్ నిర్మాణ్ అభియాన్ కన్వీనర్ మైస రాము, శక్తి కేంద్రం ఇంచార్జ్ అనిల్ పాల్గొన్నారు. అదే విధంగా కమిటీ సభ్యులుగా ల్యాదల్ల రమేష్, విక్రమ్, శివ, శ్రీను, భాష, ఆమని, అనిత, కల్పనా, ఏలీయా, శ్రీధర్, సుమన్ తదితరులు ఎన్నికయ్యారు.

## పశుగ్రాసం కోసం ఆర్థిక సహాయం



**నల్లబెల్లి జనవరి 14 ( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గంగిశెట్టి మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పశుగ్రాసం (మేత) కోసం గంగిరెద్దుల వాళ్లకు బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి అయినటువంటి గంగిశెట్టి మల్లయ్య జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగిరెద్దుల వాళ్లకు పశుగ్రాసం కోసం తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని వారు పేర్కొన్నారు.

# ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో
# పాల్గొన్న మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట/ఐనవోలు జనవరి 14, ప్రజా జ్యోతి**

భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఐనవోలు మండల కేంద్రంలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీమతి కొండ సురేఖతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత బ్రహ్మోత్సవాల వేదికకు విచ్చేసిన మంత్రి సురేఖకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఇద్దరినీ పూర్ణకుంభంతో ఆహ్వానించి వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థ-ప్రసాదాలను అందజేశారు. తదనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న విషయం మీద భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఐనవోలు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ బస్టాండ్‌ను మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు పరిశీలించి జెండా బస్సులో ప్రయాణించారు.

**భక్తుల విశ్వాసానికి ప్రతీక ఐనవోలు ఆలయం.**

**మంత్రి సురేఖ**

భోగి పర్వదినాన ఐనవోలు బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి సురేఖ తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ శైవ క్షేత్రం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి, జాతరల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలకు శాంతి, శ్రేయస్సు, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.

**దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన శైవ క్షేత్రం.**

**ఎమ్మెల్యే నాగరాజు**

భోగి సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయం తెలంగాణకే కాక దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఆలయమని తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత తదితర సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. భోగి పండుగ ప్రజలకు కొత్త ఆశలను అందజేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఈవో సుధాకర్, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**

నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 1నుండి 9 వార్డులలో ఇటీవల రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల పట్టణాభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంలో ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేస్తామని అన్నారు. వచ్చే వర్షాకాలం కంటే ముందుగానే ఈ పనులన్నీ కూడా పూర్తి అవుతాయని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ లే కాకుండా పార్క్ లు, జంక్షన్ అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో
# భాగంగా రంగవల్లుల కార్యక్రమం

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 14 (ప్రజాజ్యోతి) :**



జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రంగవల్లుల ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు భద్రత సంబంధించిన రంగవల్లులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే దొంతి
# సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నర్సంపేట జనవరి 14 (ప్రజాజ్యోతి)**



నర్సంపేట మండల మాజీ జెడ్పిటిసి అజ్మీర పద్మమేగ్య నాయక్, మాదన్నపేట మాజీ ఎంపిటిసి ఉడుగుల రాంబాబు, నాగుర్లపల్లె మాజీ సర్పంచ్ గంగడి తిరుపతిరెడ్డి, కొత్తకొండ రాజు, మాదన్నపేట మున్నూరు కాపు పెద్దమనిషి బొల్లోని రజీరు, హర్య నాయక్ తండ మాజీ ఉపసర్పంచ్ బానోతు సమ్మయ్య, బానోత్ ప్రేమ్ సింగ్, యూత్ నాయకులు వీరబోయిన మహర్షి పుట్ట రాజశేఖర్, ఆకుల శేఖర్, ఆకుతోట కుమార్, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# అమీనాబాద్ బిఆర్ఎస్ యూత్
# నూతన కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట జనవరి 14 ( ప్రజా జ్యోతి)**

అమీనాబాద్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు గా మరాటి రాజు. అమీనాబాద్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షునిగా మురహరి రంజిత్ ని, ఉపాధ్యక్షులుగా నలమాస కృష్ణ, బరిగెల శివకుమార్ ప్రధాన కార్యదర్శి గా అమ్మ వినోద్ కార్యదర్శి గా ,కదారి రాకేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శీలం వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు:నాంపల్లి శ్రీను మంగళగిరి రమేష్ మేడి రాకేష్ కంకల రాకేష్ సొరపు కరుణాకర్ .అన్న పవన్ పెంతల రాజవర్ధన్ శీలం నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు ఇన్చార్జిలుగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కదారి సాయిలు. ముదుసు శ్రీకాంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పల్లకొండ తిరుపతి, అన్న రమేష్ వార్డ్ మెంబర్ అమ్మ రాసి-మహేందర్, ఎర్ర రాజన్న, మరాఠి రవి, అమ్మ రవి, బుర్రి యాదగిరి, కదారి బీరయ్య బరిగెల కుమార్, పొన్నాల రాజు, నాంపల్లి రాజు, నాగేంద్ర చారి, గోవిందు సంపత్, మరాటి కుమారస్వామి, శీలం శంకర్, హ ర్ష మహేందర్, అమ్మ విజేందర్, మేడి సతీష్ అయిత సందీప్, ప్రభాస్, బాధ్యులు, వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, యూత్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాధితురాలికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**కొత్తగట్టు పుష్పకు రూ. 1.40 లక్షల చెక్కు పంపిణీ చేసిన**

**గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ యాదవ్**



**నల్లబెల్లి, జనవరి 14( ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచింది. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కొత్తగట్టు పుష్ప ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ క్రమంలో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ. 1,40,000 (లక్షా నలభై వేలు) మంజూరయ్యాయి. బుధవారం నల్లబెల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ. ఆపదలో ఉన్న పేదలకు సి.ఎం.ఆర్.ఎఫ్ ఒక వరమని, దీనిని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో నాయకులు మద్రి రాజు, బత్తిని మల్లయ్య, కోలా లింగయ్య, మాసంపల్లి ప్రభాకర్, కసిగుజ్జుల బ్రహ్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

# యువత శక్తిని సద్వినియోగం చేసే మార్గం క్రీడలే

**- మద్యం వద్దు - మైదానం ముద్దు - గంజాయి వద్దు -గ్రౌండ్ మనకు హద్దు ఎస్ఐ శ్రీదేవి**




**తరిగొప్పుల జనవరి 14 ప్రజాజ్యోతి**

అక్కరాజుపల్లి గ్రామం లో యూనిక్ యూత్ అధ్యక్షులు మంచినీళ్ల రాకేష్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో దాతలు సహకారం తో గ్రామంలో వాలీబాల్ మరియు క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తరిగొప్పుల ఎస్ఐ శ్రీదేవి వాలీబాల్‌కు తొలి సర్వీస్ ఇచ్చి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ "క్రీడలు యువతకు క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయి. గ్రామీణ యువత ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలి. క్రీడలే యువత భవిష్యత్తుకు పునాది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో యూత్ సభ్యులు, గ్రామ యువకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటలను ఉత్సాహంగా వీక్షించారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో యునిక్ యూత్ ఉపాధ్యక్షులు పురామని రాజు సభ్యులు మధు ప్రకాష్ రవి కరుణాకర్ సంపత్ నితీష్ అవినాష్ గ్రామస్తులు యూవకులు పాల్గొన్నారు

# క్రీడా పోటీల నిర్వహణ స్ఫూర్తిదాయకం :ఎస్సై రాజేష్ రెడ్డి

**చెన్నారావుపేటలో ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్**



**చెన్నారావుపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)** యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని, క్రీడా పోటీల నిర్వహణ స్ఫూర్తిదాయకమని చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట గ్రామ యువత ఆధ్వర్యంలో, సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య సహకారంతో, పిట్టల విజయ్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలు బుధవారం విజయవంతంగా ముగిశాయి.మొత్తం 15 టీంలు పాల్గొన్న ఈ టోర్నీలో అమీనాబాద్‌కు చెందిన శ్రీకాంత్ జట్టు విజేతగా నిలవగా, చెన్నారావుపేట పవన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10,000 నగదును సర్పంచ్ అందజేయగా, రెండో బహుమతిగా రూ. 5,000 నగదును పిట్టల కుమారస్వామి అందజేశారు.బెస్ట్ బౌలర్‌గా విజయ్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా యాకోబ్ బహుమతులు అందు కున్నారు.బహుమతి ప్రదానో త్సవంలో ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... యువత క్రీడలతో పాటు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించడం లాంటి ప్రాముఖ్యతను వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. సర్పంచ్ శ్వేత కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. గ్రామ యువత ప్రతి సామాజిక కార్యక్రమంలో ముందుండటం సంతోషకరమని, వారికి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు.టోర్నీని విజయవంతంగా నిర్వహించిన యువత సభ్యులు ధీరజ్, సాయి వరుణ్, రోహిత్, రాకేష్ తదితరులను ఎస్సై మెడల్స్‌తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మీమూర్తి,వార్డు సభ్యులు లక్కరాజు, కుసుమ నరేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లబెల్లి, జనవరి 14(ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో బుధవారం 'ప్రజాజ్యోతి' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాములు, మాజీ ఉపసర్పంచ్ కిష్టోజు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాజ్యోతి దినపత్రిక కీలకంగా వ్యవహరిస్తోందని కొనియాడారు. పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి ఈ సందర్భంగా వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పత్రిక మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కలం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, ప్రజాజ్యోతి ప్రతినిధి కొమ్మురాజుతో పాటు కొల్లూరి శంకర్ రావు, పూరేళ్ళ మల్లయ్య, గాజులపాటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మధ్య భోగి పండుగ సంబరాలు

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత**



**ఏటూర్ నాగారం జనవరి 14 ప్రజా జ్యోతి**

రైతు సంస్కృతిని, తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఐక్యత – స్నేహభావాన్ని చాటిన భోగి సంబరాలు ప్రజలే మా బలం – ప్రజలే మా భవిష్యత్అనే సంకల్పంతో ముందుకు సాగుతూ ప్రజల మధ్యనే భోగి సంబరాలను జరుపుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు వారి సతీమణి సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి గా ఉండాలిఅని ఆకాంక్షిస్తూ ప్రజల మధ్యే మా పండుగలు ప్రజలతో కలిసే మా సంబరాలు ప్రజలతో కలిసి భోగి పండుగ సంబరాలను ఆనందంగా జరుపుకున్న లక్ష్మణ్ బాబు శ్రీలత తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా, ఐక్యతను చాటుతూ జరిగిన భోగి సంబరాలు ప్రజలతో మా అనుబంధాన్ని మరింత బలపరిచాయి ప్రజల మధ్య భోగి సంబరాలు జరుపుకోవడంతో ప్రజల గురించి బాధ్యత మాపై ఇంకా మరింత రెట్టింపు అయిందని కాకులమర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత అన్నారు.ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రజల మధ్యన ఇంత ఆనందంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎటురునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అన్నారు.ఈ వేడుకలు పిఆర్ఆర్ యూనిటీ చారిటీ ట్రస్ట్ మరియు స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణస్త్రంలో నిర్వహించిన భోగిమంటల వేడుకల్లో సర్పంచ్ శ్రీలత టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు ఉప సర్పంచ్ ఎల్లయ్య టిఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి తాడూరి రఘు నిర్వాహకులు వెలకుర్తి లక్ష్మణ చారి బిక్షపతి పాలకుర్తి శ్రీనివాస్ ప్రభాకర్ వెంకటేశ్వర్లు ధనుష్ తదితరులు పాల్గొన్నారు

# రంగవల్లుల పోటీల్లో నారక్కపేట మహిళల ప్రతిభ

## విజేతలకు బహుమతులు అందజేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి



నల్లబెల్లి, జనవరి 14( ప్రజా జ్యోతి):
సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనువిందు చేశాయి. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల విజేతలకు బుధవారం గ్రామ సర్పంచ్ దండెం సంపత్ అధ్యక్షతన బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ. గ్రామీణ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకమన్నారు. సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ. పండుగ వేళ మహిళలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈర్ల అఖిత ప్రథమ, దండెం నికిత ద్వితీయ, మేకల అస్మిత తృతీయ బహుమతులు సాధించారు. కన్సోలేషన్ బహుమతులను గుండెకారి తన్మిత, శనిగరం అర్చన, దండెం శిరీషలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఉపసర్పంచ్ సూరబోయిన రాంబాబు, మాజీ ఎంపీటీసీ గుండాల రాజకొంరయ్య . వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పారపు రాంబాబు, వక్కల సంతోష్, కాగితపు రాజేంద్ర చారి, పోగుల పైడి, కన్నూరి రమేష్, మిడి దొడ్డి శ్రీను, యూత్ అధ్యక్షుడు మొట్టే గణేష్, కార్యదర్శి తిప్పారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

## గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నారావుపేట జనవరి 14 ( ప్రజా జ్యోతి)
హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమావడంతో కాంగ్రెస్ పార్టీని వీడుతున్న నాయకులు ,కార్యకర్తలు.నర్సంపేట నియోజకవర్గం కెసిఆర్ పాలనలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం అని భావించి నర్సంపేట మున్సిపాలిటీ మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు తండాలలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరుతున్న నాయకులు కార్యకర్తలు చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షులు



మరియు మండల ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచులు, మండల నాయకులు ,క్లస్టర్ బాధ్యులు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు పతంగుల పంపిణీ

వరంగల్ సిటీ, జనవరి 14(ప్రజాజ్యోతి):
గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ పిన్నవారి వీధిలో వరంగల్ జిల్లా మహేష్ బాబు యువసేన ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు పతంగులు, మాంజాలు చెరకాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రత్యేకంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన పతంగులు పంపిణీ చేయడం ఆకర్షణగా



నిలిచింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ హాజరై మాట్లాడుతూ సంక్రాంతి వేళ ప్రతి ఒక్కరూ ఇంటి అందమైన ముందు ముగ్గులు వేసుకొని, పిండి వంటలు చేసుకుని, పిల్లలతో సంతోషంగా గాలిపటాలను ఎగరవేస్తూ మన తెలంగాణ సంస్కృతిని చాటుతూ జరుపుకుంటాము. గాలిపటాలు చైనా మాంజా దారాలు కాకుండా స్వదేశీ సాదా దారాలే వాడాలని కోరారు. కార్యక్రమంలో సుమారు 500మందికి పతంగులు పంపిణీ చేశారు.

# పలిమెల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## విధినిర్వహణ పై ప్రత్యక్ష ఆరా తీసిన ఎస్పీ



పలిమెల జనవరి 14 (ప్రజా జ్యోతి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలుపుతూ పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాల శుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో పాటు, త్వరిత న్యాయం, పారదర్శక సేవలు అందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పోలీసులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు, సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, పలిమేల ఎస్ఐ రమేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేటలో పాడి పశువుల అందాల పోటీలు

## అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం

## ఎమ్మెల్యే దొంతి, ఎంపీ బలరాం నాయక్



నర్సంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)
నర్సంపేట గ్రామాల్లో పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలో శాంతి సేన రైతు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల అందాల పోటీల కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ పోరిక బలరాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై గేదెలను,పాడి ఆవులను,అనేక జాతులకు చెందిన పశువులను కుక్కలను,కోళ్లను పరిశీలించారు,అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమ కూరగాయల పెంపకం అంతరించిపోతుందని గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి కోసం పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని,చేలలో చిలకల్లో కూరగాయల మొక్కలను పెంచుకొని కుటుంబాలకు కొంత సహకారంగా ఉండాలని ప్రతి వస్తువు కొనుక్కునే విధంగా కాకుండా పాలు గుడ్లు కూరగాయలు కోళ్లు,వంటి వాటిని ఇళ్లలోనే సమకూర్చుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం పడదని సూచించారు అంతరించిపోతున్న సంస్కృతిని శాంతి సేన రైతు పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అని సుదించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగగిరిలో వైభవంగా గోదాదేవి-రంగనాథ స్వామి కళ్యాణం

## శ్రీ చెన్నకేశవ తీర్థంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



చెన్నారావుపేట జనవరి 14 ( ప్రజా జ్యోతి)
చెన్నారావుపేట మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే శ్రీ చెన్నకేశవ స్వామి తీర్థం (జాతర) లో భాగంగా బుధవారం గోదాదేవి-రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. దశాబ్దాలుగా ప్రతి సంక్రాంతికి నిర్వహించే శ్రీ చెన్నకేశవ స్వామి తీర్థం లింగగిరి గ్రామ ఆనవాయితీ. ఈ పవిత్ర తీర్థంలో భాగంగా నిర్వహించిన కళ్యాణ వేడుకను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల మధ్య గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. అమ్మవారిని స్వామివారిని అందంగా అలంకరించి ప్రత్యేక హారతులు సమర్పించారు. భజనలు మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తులలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ వేళ శ్రీ చెన్నకేశవ స్వామి తీర్థం సందర్భంగా జరిగిన ఈ కళ్యాణోత్సవం గ్రామంలో భక్తి భావాన్ని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పలు గ్రామాలలో తరలివచ్చిన భక్తజనం మహిళలు యువకులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.